రాగం : ఆనందభైరవి

తాళం :

రచన : అన్నమయ్య

సంగీతం :

గానం :

# 160. ఇట్టి ముద్దులాడి

ప॥ ఇట్టి ముద్దులాడి బాలుడేడ వాడు వాని

బట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే

ఇట్టి ముద్దులాడి బాలుడేడ వాడు వాని

బట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే

వాని పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే

చ॥1 గామిడై పారితెంచి కాగెడి వెన్నలలోన

చేమ పూవు కడియాల చేయి బెట్టి

గామిడై పారితెంచి కాగెడి వెన్నలలోన

చేమ పూవు కడియాల చేయి బెట్టి

చీమ కుట్టెనని తన చెక్కిట కన్నీరు జార

వేమరు వాపోవువాని వెడ్డు వెట్టరే

చీమ కుట్టెనని తన చెక్కిట కన్నీరు జార

వేమరు వాపోవువాని వెడ్డు వెట్టరే

ఇట్టి ముద్దులాడి బాలుడేడ వాడు వాని
పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే
వాని పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే

చ॥2 ముచ్చువలె వచ్చి తన ముంగ మురువుల - చేయి
తచ్చెడి పెరుగులోన తగబెట్టి
ముచ్చువలె వచ్చి తన ముంగ మురువుల - చేయి
తచ్చెడి పెరుగులోన తగబెట్టి
నొచ్చెనని చేయిదీసి నోరనెల్ల జొల్లుగార
వొచ్చెలి వాపోవువాని నూరడించరే
నొచ్చెనని చేయిదీసి నోరనెల్ల జొల్లుగార
వొచ్చెలి వాపోవువాని నూరడించరే
ఇట్టి ముద్దులాడి బాలుడేడ వాడు వాని
పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే
వాని పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే

చ॥3 ఎప్పుడు వచ్చెనో మా ఇల్లుచొచ్చి పెట్టెలోని

చెప్పరాని వుంగరాల చేయివెట్టి

ఎప్పుడు వచ్చెనో మా ఇల్లుచొచ్చి పెట్టెలోని

చెప్పరాని వుంగరాల చేయివెట్టి

అప్పడైన వేంకటాద్రి అసవాలకుడు - గాన

తప్పకుండ బెట్టె వాని తలకెత్తరే

అప్పడైన వేంకటాద్రి అసవాలకుడు - గాన

తప్పకుండ బెట్టె వాని తలకెత్తరే

ఇట్టి ముద్దులాడి బాలుడేడ వాడు - వాని

పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే

వాని పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే